


# సహవాసము

**మూల వాక్యము:**

**1యోహా 1:3** మాతో కూడ మీకును సహవాసము కలుగునట్లు మేము చూచిన దానిని మీకును తెలియజేయుచున్నాము.

**ముందు మాట:**

సహ అనగా కలసి. వాసము అనగా నివసించుట. సహవాసము అనగా కలసి నివసించటం.ఒక కుటుంబీకులు కలసి ఒకే చోట నివసిస్తారు. బంధువులు ఒకే చోట కలసి colony లాగా ఉంటారు. కొన్నిమార్లు ఒక జాతి లేక మతము వారు ఒకే చోట కలిసి జీవిస్తారు.

పరిశుద్ధ బైబిల్ గ్రంథం వివిధ రకాల సహవాసం గురించి మనకు నేర్పిస్తుండగా మనము జాగ్రత్త నేర్చుకుందాం.

**సహవాసము – వివిధ రకాలు:**

## I. సమస్యలు తెచ్చిపెట్టె సహవాసములు:

**1. అన్యుల సహవాసము:– కీర్త 106:35** అన్యజనులతో సహవాసము చేసి వారి క్రియలు నేర్చుకొనిరి. **యెష 2:6** యాకోబు వంశమగు ఈ జనము తూర్పున నుండిన సంప్రదాయములతో నిండికొనియున్నారు. వారు ఫిలిష్తీయుల వలె మంత్ర ప్రయోగము చేయుదురు. అన్యులతో సహవాసము చేయుదురు గనుక నీవు వారిని విసర్జించియున్నావు.

**2. కోపచిత్తునితో సహవాసము:– సామె 22:24** కోపచిత్తునితో సహవాసము చేయకుము క్రోధము గల వానితో పరిచయము కలిగి యుండకుము.

**3. మాంసము హెచ్చుగా తిను వారితో సహవాసము:– సామె 23:20** ద్రాక్షరసము త్రాగు వారితోనైనను మాంసము హెచ్చుగా తిను వారితోనైనను సహవాసము చేయకుము.

**4. దుర్జనుల సహవాసము:– సామె 24:1** దుర్జనులను చూచి మత్సరపడకుము వారి సహవాసము కోరకుము.

**5. తుంటరుల సహవాసము:– సామె 28:7** ఉపదేశము నంగీకరించు కుమారుడు బుద్ధి గలవాడు తుంటరుల సహవాసము చేయువాడు తన తండ్రికి అపకీర్తి తెచ్చును.

**6. స్త్రీల సహవాసము:– సామె 31:3** నీ బలమును స్త్రీలకియ్యకుము రాజులను నశింపజేయు స్త్రీలతో సహవాసము చేయకుము.

## II. సంతోషము, సమాధానకరమైన సహవాసములు:

**1. కుమారుని సహవాసము:- 1కొరింథీ 1:9** మన ప్రభువైన యేసు క్రీస్తు అను తన కుమారుని సహవాసమునకు మిమ్మును పిలిచిన దేవుడు నమ్మతగినవాడు.

**2. ఆత్మ యందు సహవాసము:- ఫిలి 2:1** కావున క్రీస్తునందు ఏ హెచ్చరికయైనను, ప్రేమ వలన ఆదరణయైనను, ఆత్మ యందు ఏ సహవాసమైనను,ఏ దయారసమైనను, వాత్సల్యమైనను ఉన్న యెడల

**3. అన్యోన్య సహవాసము:- 1యోహా 1:7** అయితే ఆయన వెలుగులో నున్న ప్రకారము మనమును వెలుగులో నడిచిన యెడల మనము అన్యోన్య సహవాసము గలవారమై యుందుము; అప్పుడు ఆయన కుమారుడైన ఏసు రక్తము ప్రతి పాపము నుండి మనలను పవిత్రులనుగా చేయును.

**4. శ్రమల సహవాసము:- ఫిలి 3:10** ఏ విధము చేతనైనను మృతులలో నుండి నాకు పునరుత్థానము కలుగవలెనని, ఆయన మరణ విషయములో సమానానుభవము గలవాడనై, ఆయనను ఆయన పునరుత్థాన బలమును ఎరుగు నిమిత్తమును,

**5. సేవా సహవాసము:- కొలస్సీ 4:7** ప్రియ సహోదరుడును,ప్రభువు నందు నమ్మకమైన పరిచారకుడున, నాతోడి సేవకుడునైన తుకికు నన్నుగూర్చిన సంగతులన్నియు మీకు తెలియజేయును.

**6. సువార్త సహవాసము:- ఫిలి 1:5** మొదటి దినము నుండి ఇది వరకు సువార్త విషయములో మీరు నాతో పాలివారై యుండుట చూచి మీలో ఈ సత్ క్రియ నారంభించిన వాడు యేసు క్రీస్తు దినము వరకు దానిని కొనసాగించునని రూఢిగా నమ్ముచున్నాను.

**7. అపొస్తులులతో సహవాసము:- అపొ.కా 2:42** వీరు అపొస్తలుల బోధయందును, సహవాసమందును, రొట్టె విరుచుట యందును ఎడతెగక యుండిరి.

**8. దేవునితో సహవాసము:- 1కొరింథీ 1:9** మన ప్రభువైన యేసు క్రీస్తు అను తన కుమారుని సహవాస మునకు మిమ్మును పిలిచిన దేవుడు నమ్మతగినవాడు.

**9. విశ్వాసులతో సహవాసము:- 1యోహా 1:3**
మాతో కూడ మీకును సహవాసము కలుగునట్లు మేము చూచిన దానిని వినిన దానిని మీకును తెలియజే యుచున్నాము. మన సహవాసమైతే తండ్రితో కూడను ఆయన కుమారుడైన యేసు క్రీస్తుతో కూడనుఉన్నది.
**యోబు 34:9** నరులు దేవునితో సహవాసము చేయుట వారి కేమాత్రమును ప్రయోజనకరము కాదని అతడు చెప్పుకొనుచున్నాడు.

**ముగింపు:**

లోకస్థులే చెడు సహవాసాలేంటో, మంచి సహవాసాలేంటో చెబుతుంటారు. అలాంటిది విశ్వాసులైన మనం ఎలాంటి సహవాసము చేయాలన్నది వాక్యానుసారంగా తెలుసుకొని, ఆలాగున చేసి ఆశీర్వదించబడాలనేది క్రీస్తు ఆశ. మా ప్రయాస.

అట్టి కృప ఆత్మ దేవుడు మనకందరికి అనుగ్రహించును గాక. ఆమేన్.